

**అచ్చమైన ట్రస్టీషిప్..**
**ఆధ్యాత్మిక నాయకత్వం**

నాయకుడు ఆధ్యాత్మికవేత్త అయినప్పుడు.. పాలన ధర్మ సంస్థాపనలా సాగుతుంది. 'నాయకత్వ విధానాలలో అత్యుత్తమమైంది ఆధ్యాత్మిక నాయకత్వం' అంటారు 'స్పిరిచ్యువల్ లీడర్‌షిప్' పుస్తక రచయిత ఓస్వాల్డ్ జె. సాండర్స్. నాయకత్వానికి సంబంధించి అనేక సిద్ధాంతాలు వచ్చాయి. అవన్నీ అధికారం, కేంద్రీకరణ, వికేంద్రీకరణ, బడ్జెట్, వ్యూహాలు తదితర అంశాలను చర్చించాయే కానీ, పాలకుడికి పాలితులకు మధ్య సంబంధాన్ని ప్రస్తావించలేదు. ఆధ్యాత్మిక పాలకుడు బాధ్యతలో తండ్రి, పోషణలో తల్లి, మంచిచెడులు విప్పి చెప్పడంలో గురువు, సాయపడటంలో తోబుట్టువు, మంచిని కోరడంలో స్నేహితుడు. అధికారం తనది కాదనుకుంటాడు. అంతిమంగా ప్రజలే పాలకులని విశ్వసిస్తాడు. రాజ్య పరిధిలోని జల సంపదకు, ఖనిజ సంపదకు, ఖజానాకు అచ్చమైన ధర్మకర్తలా వ్యవహరిస్తాడు. కేసీఆర్‌ది కూడా నూటికి నూరుశాతం ఆధ్యాత్మిక నాయకత్వమే. కాబట్టే, బొడ్డూడని బిడ్డలాంటి తెలంగాణకు ఏం అవసరమన్నది అర్థం చేసుకున్నారు. ఆ తపన లోంచి పుట్టుకొచ్చిన పథకాలు ఇప్పుడు అంతర్జాతీయ అధ్యయనాలకు ముడిసరుకు అవుతున్నాయి. ఢిల్లీ పాలకులు వెనక బెంచీ మొద్దబ్బాయిలా వాటిని మక్కికి మక్కీ కాపీ కొడుతున్నారు. నాయకుడు తండ్రిలా, తల్లిలా ఆలోచించినప్పుడే ఇదంతా సాధ్యం. కేసీఆర్ రాజకీయాన్ని మతంతో ముడిపెట్టరు, ధర్మంతో అనుసంధానిస్తారు. రాజశ్యామల అయినా, అయుత చండీయాగమైనా.. సర్వజనుల శ్రేయస్సు కోసమే. 'ప్రతి మతంలోనూ వెలుగుచీకట్లు ఉంటాయి. దేన్ని ఎంచుకుంటామన్నది మన విజ్ఞతపై ఆధారపడి ఉంటుంది' అంటారాయన. వైష్ణవాన్ని పాటించే కుటుంబం నుంచి వచ్చినా.. శివతత్వాన్నీ నరనరానా జీర్ణించుకున్నారు. కొత్త జిల్లాలకు భద్రాద్రి, రాజన్న, జోగులాంబ అని పేర్లు పెట్టారు. బ్యారేజీలకు, పంప్ హౌస్‌లకు అన్నపూర్ణ, పార్వతి, సరస్వతి, సీతారామ, గాయత్రి, లక్ష్మి అని నామకరణం చేశారు. జానపదుల దేవతలు కొండ పోచమ్మ, సమ్మక్క, సారక్కలనూ విస్మరించలేదు. యాదాద్రి పునర్నిర్మాణం ఓ చారిత్రక సందర్భం.

**దటీజ్.. కేసీఆర్!**

**పదహారణాల**
**మానవతావాది**

అవును. ఆయన వ్యూహకర్తే.
ఆ వ్యూహాలు ఎన్నికలకే పరిమితం.
అవును. ఆయన కాకలుతీరిన పొలిటీషియనే.

రాజకీయాల కాలవ్యవధి నోటిఫికేషన్ నుంచి పోలింగ్ వరకే. ఆ తర్వాత.. పార్టీలకు అతీతుడు. ప్రత్యర్థులకూ ఆత్మీయుడే.

కేసీఆర్ సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎన్నో మజిలీలు. ఎంతోమంది ఆత్మీయులు. అపారమైన పరిచయాలు. అందరి పేర్లూ ఆయనకు గుర్తుంటాయి. ఎక్కడ కనిపించినా తానే ముందుగా పలకరిస్తారు. కరచాలనం చేస్తారు. హత్తుకుంటారు. అడగకుండానే అవసరాలను గ్రహిస్తారు. చేయగలిగినంత సాయం చేస్తారు. ఓ సందర్భంలో ఏదో సమాచారం కోసం తన ఉద్యమ సహచరుడిని ప్రగతి భవన్‌కు పిలించారు కేసీఆర్. అప్పటికే ఆయనకు ప్రభుత్వంలో ఓ మంచి బాధ్యతే అప్పగించారు. కానీ ఎందుకో అతను పరధ్యానంగా ఉన్నట్టు అనిపించింది. 'ఏమైనా సమస్యా?' అని అడిగారు. 'మొన్న సిటీబస్‌లో వస్తుంటే.. ఎవరో పర్సు కొట్టేశారు. పదివేల రూపాయలున్నాయి. చిన్న మొత్తం కాదు కదా. మిడిల్ క్లాస్ జీవితాలు' అని బాధగా చెప్పారాయన. ఆ సన్నిహితుడు అటు వెళ్లగానే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి 'ఫలానా వ్యక్తిని ఉన్నతాధికారులతో సమానంగా చూడండి. వాహన సౌకర్యం, జీతభత్యాలు కూడా ఆ స్థాయిలోనే ఉండాలి' అని ఆదేశించారు. ఆ తర్వాత ఎప్పుడూ ఆ వ్యక్తి సిటీ బస్సు ఎక్కలేదు. మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి క్యాన్సర్‌తో బాధపడుతూ తన దగ్గరికి వచ్చినప్పుడైతే, తన ఆత్మీయుడికి వచ్చిన కష్టానికి విలవిలలాడిపోయారు. అమెరికా పంపి, ఆధునిక చికిత్స చేయించారు.

తెలంగాణ ఉద్యమం ఊపందుకుంటున్న సమయం. ఓ రోజు కేసీఆర్ ఇంట్లోంచి బయటికి వస్తున్నారు. ఎదురుగా ఓ ముస్లిం మహిళ నిలబడి ఉంది. దగ్గరికి పిలిచి పలకరించారు. తన కూతురికి ఎంబీబీఎస్‌లో సీటు వచ్చిందనీ, కానీ ఫీజు కట్టేంత స్తోమత తనకు లేదని ఏడుస్తూ చెప్పింది. ఉద్యమనేత మనసు ద్రవించింది. చాలామందికి ఫోన్లు చేశారు. మొత్తానికి కొంత డబ్బు పోగైంది. తానూ కొంత జోడించి ఆమెకు ఇచ్చి పంపారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఎలాంటి ప్రచారమూ లేకుండా ఎంతోమందికి సాయం చేశారు. పినతల్లి చేతిలో నరకయాతన అనుభవిస్తున్న ఓ బాలికను దత్తత తీసుకుని, జీవితంలో స్థిరపడిన తర్వాత ఘనంగా పెళ్లి చేశారు.

**దటీజ్.. కేసీఆర్!**

* * *

'మనిషెప్పుడు కూడా పుట్టింతర్వాత నేర్చుకుంటడు తప్ప పుట్టక ముందు అన్ని నేర్చుకొని ఎవ్వలం బూమి మీదికి రాం. టైం మన కోసం ఆగది. ఆ ఉన్న టైంను ఎవలెంత గొప్పగ వాడుకుంటరు. దాన్నెంత బాగ ఆస్వాదించినం. మనం బెట్టుకున్న లక్ష్యాలేమైన ఉన్నయా? ఆ లక్ష్యం దిశగా మనం అడుగు బెడ్తున్నమా? సమస్య నుంచి పారిపోవద్దు. వియ్ షుడ్ రన్ ఇన్ టు ద ప్రాబ్లమ్' అంటారు కేసీఆర్. నిజమే. ఆయనేం గాంధీ – నెహ్రూ కుటుంబంలో పుట్టలేదు. సామాన్య నేపథ్యం నుంచి వచ్చిన అసామాన్య నేత. జనం గుండెచప్పుడు తెలిసిన ఉద్యమకారుడు. ఎన్నికల రాజకీయాలతో ప్రజల కల నిజం చేయవచ్చని గ్రహించిన ప్రజాస్వామ్యవాది. ఒకరిలా నాయనమ్మ, జేజమ్మ పేరు చెప్పుకోరు. జై తెలంగాణ నినాదం మాత్రమే చేస్తారు. మరొకరిలా జనాన్ని విభజించి దేశాన్ని పాలించాలని అనుకోరు. ఉద్యమం కోసం సబ్బండ వర్గాలను సమైక్యం చేసిన చరిత్ర ఆయనది.

మనకిప్పుడు కావాల్సింది.. పార్టీలు మారే నాయకులో.. నాయకులను మార్చే పార్టీలో కాదు. బలమైన పాలకుడు. మడమతిప్పని యోధుడు.'గాడిదకు గడ్డేసి ఆవుకు పాలు పిండితే పాలొస్తయా?'

**తెలంగాణ నిలవాలంటే..**
**కేసీఆర్ గెలవాలంతే!**
**ఓట్ ఫర్ సార్. ఓట్ ఫర్ కార్.**

**మెడికల్ కాలేజీలు**

గతంలో.. ఆంధ్ర నాయకుల పాలనతో తెలంగాణ చాలా నిర్లక్ష్యానికి గురైంది. ప్రభుత్వ రంగంలో ఐదంటే ఐదే మెడికల్ కాలేజీలు ఉండే! కేంద్రం వివక్ష చూపించి ఒక్క మెడికల్ కాలేజీ మంజూరు చేయకున్నా.. మనకు శక్తి ఉంది కాబట్టి జిల్లాకో మెడికల్ కాలేజీ చొప్పున 33 జిల్లాల్లో మనమే కట్టుకుంటున్నం. ఆ మాత్రం సహకరించని బీజేపీకి మనం ఎందుకు ఓట్లు వేయాలే?

**టీఎస్ ఐపాస్**

గతంలో పారిశ్రామికంగా తెలంగాణలో ఒక వెలితి ఉండేది. ఇప్పుడు తెలంగాణ బిడ్డలు రైళ్లు తయారు చేసే రోజులు వచ్చాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా టీఎస్–ఐపాస్ తీసుకొచ్చినం. ఇది దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. దాదాపు ఎనభై దేశాల పారిశ్రామిక విధానాలను పరిశీలించి టీఎస్–ఐపాస్‌కు రూపకల్పన చేశాం. ఫలితంగా తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తున్నది.

